# దేవుని నీతి

## God's Righteousness

**పాఠ్యోద్దేశము :** దేవుని నీతిని మరియు మానవాళితో దేవుని నీతికి గల సంబంధాన్ని నిర్వచించుట.

**లేఖనములు :** రోమా 1:16,17; 3:1-8; 3:21-26; 5:17; 9:30; 10:10

**పదనిర్వచనము :** నీతి, న్యాయము (డైకొసునే - dikaiosune). సరిగా ప్రవర్తించుట లేదా న్యాయముగా ప్రవర్తించుట. ఇది దేవుని లక్షణము.

## ఉపోద్ఘాతము

రోమా పత్రిక అభ్యాసమైన ఈ రెండవ భాగములోని మొదటి నాలుగు పాఠములు దేవుని ఉగ్రత అంటే ఏమిటో అర్థం చేసుకోవడానికి తోడ్పడెను. సత్యమును అడ్డగించు వారి మీద దేవుని ఉగ్రత ఉండునని మనము గ్రహించాము. దేవుని గూర్చిన సత్యమును వారు అడ్డగించునంతసేపు ఉగ్రత వారి మీద ఉండుట కొనసాగుతుంది. వారి నిత్యత్వము గూర్చి యోచించుట బహుభయంకరమైనది. ఎందుకంటే దేవుని ఉగ్రత మరియు రౌద్రము వారి మీద శాశ్వతముగా ఉంటాయి (మార్కు 9:48). దేవుని ఉగ్రత క్రింద జీవించువ్యక్తి అతడు లేక ఆమె యొక్క జీవితము బలహీన ప్రవర్తనను వృద్ధి చేసుకొని సంతోషము లేని వ్యక్తిగా మార్చబడును అని మనము తెలుసుకొన్నాము. దేవుని ఉగ్రత మరియు మానవుని వ్యక్తిత్వము మధ్య నేరుగా సంబంధమున్నది. ఆదామునందు పుట్టి ఈ లోకరాజ్యంలో మంచి చెడులను గూర్చిన తెలివిని సాధకము చేయుటకు పరిపక్వత చెందిన మానవుడు అతడే.

రెండవ భాగములోని మిగిలిన పాఠాలు "క్రీస్తునందు" ఆదాము యొక్క స్వభావముతో దేవుని నీతి మానవాళిపైన నేరుగా ఎలా ప్రభావము చుపిందో తెలియ జేస్తాయి. అతడు లేక ఆమె బలమైన గుణమును వృద్ధి చేసుకొనగలిగి దేవుని నీతితో వారికున్న సంబంధమును బట్టి సంతోషముగానుందురు. మనము దేవుని నీతిని నిర్వచించి అది ఏ విధంగా "క్రీస్తునందు" బయలుపరచబడెనో చూద్దాం. పరిపూర్ణత లేని ఒక వ్యక్తి దేవుని నీతిని పొందుకొని దేవునితో సమాధానమును అతడు ఎలా పొందగలడో చూద్దాము. ఇది కార్యరూపంగా విశ్వాసము చేత నీతిమంతునిగా తీర్చబడుటయను సిద్ధాంతము.

## పాఠము

ఆయన చేయునదియు మరియు ఆయన ఇష్టపడు సమస్తమును మానవుని చేత తప్పక జరిగింపబడవలెనని ననునదియే దేవుని నీతియై యున్నదని చెప్పబడెను. దేవుని ఉగ్రతయు దేవుని నీతియైయున్నది. ఇది దేవుని నీతి యొక్క మంచి వివరణయై యున్నది; అయిననూ, మన జీవితాలకు దీనియొక్క సంబంధమును గూర్చిన మరింత వివరణను తెలుసుకొందాము. దేవుని నీతి ఇప్పుడు వెల్లడిచేయబడెనని బైబిలు గ్రంథము చెప్పుచున్నది. క్రీస్తులో విశ్వాసము కలిగిన వారికి అది బయలు పరచబడెను (రోమా 3:21,22). దేవుని నీతికి, ధర్మశాస్త్రమును మరియు ప్రవక్తలును సాక్ష్యమిచ్చెనని ఈ లేఖనములు తెలియపరుచుచున్నవి:

*ఆయన నీతిని ప్రేమించువాడు యథార్థవంతులు ఆయన ముఖదర్శనము చేసెదరు. కీర్తన. 11:7.*

*యెహోవా తన మార్గములన్నిటిలో నీతిగలవాడు తన క్రియలన్నిటిలో కృపచూపువాడు*
*కీర్తన. 145:17.*

*ఆయన ఆజ్ఞలన్నియు న్యాయములు కీర్తన. 119:172.*

దేవుడు సృష్టించిన మానవుడు నీతిమంతుడు. "యథార్థపరుడై నాకట్టడలను గైకొనుచు నా విధులనను సరించుచుండిన యెడల వాడే నిర్దోషియగును, నిజముగా వాడు బ్రదుకును; ఇదే ప్రభువైన యెహోవా వాక్కు" (యెహెజ్కేలు 18:9).

దేవుని సింహాసనము నీతి మీద స్థాపించబడెను. 'నీతిన్యాయములు నీ సింహాసన మునకు ఆధారములు కృపాసత్యములు నీ సన్నిధానవర్తులు' (కీర్తన. 89:14).

ఏదైన ఒకటి మంచిగా లేక చెడుగా ఎందుకు ఉన్నదో అను దానిని గూర్చి గొప్ప తాత్విక వేత్తలు మరియు మేధావులు ఆలోచించి అనేక పుస్తకములను వ్రాసిరి. బైబిలు గ్రంథమును దేవుని వాక్యముగా మనము అంగీకరించినట్లయితే ఇది కష్టతరమైన అంశం కాదు. ఏదైనా చర్య గాని ఆలోచన గాని మంచిగా లేక చెడుగా ఎందుకుంటుంది? జవాబు దేవుని దగ్గర ఉంది. మంచి చెడులను గూర్చిన తీర్పంతటికి దేవుని నీతి ప్రామాణికమైయున్నది.

రోమా 3:1-8లో ఉన్న చర్చాంశము ఇదే. అయితే ఈ విషయముల నిమిత్తమై లోకానికి తీర్పు తీర్చుటకు వాడబడిన ప్రమాణము దేవుని సత్యము అని పౌలు చెప్పాడు. మంచి చెడులను గూర్చి తీర్పు తీర్చుటకు దేవుని నీతిని మనము ప్రమాణము వలె కలిగియుండకపోతే, మంచి చెడులను నిర్ణయించుట మనకు సాధ్యం కాదు. దేవుని స్వంత నీతి శాసనమునకు ఆయనకున్న నమ్మకత్వమే దేవుని నీతియైయున్నది. "పాపము చేయువాడు తప్పక మరణించవలెను" అనునదే దేవుని నీతి శాసనమై యున్నది (రోమా1:32). విశ్వాసము చేత నీతిమంతులుగా తీర్చబడుటయను సిద్ధాంతమును గురించి తరములుగా నమ్మకత్వము కలిగిన ప్రజల పాపములను దేవుడు ఉపేక్షించుచున్నాడు (రోమా 4:1-8). యేసు క్రీస్తును సిలువకు పంపుట ద్వారా ఆయన తన స్వంత శాసనము పట్ల తన విశ్వాస్యతను కనుపరిచెను (రోమా 3:21-26).

రోమా 3:1-8లో ఉన్న దేవుని విశ్వాస్యతను గూర్చి పౌలుతో పాటుగా ఆలోచించెదము. యూదులు దేవుని కార్యములను పొందుకొనెను. కార్యము అనగా దేవుని యొద్దనుండి వచ్చు

జవాబు లేదా ప్రత్యుత్తరమైయున్నది. ఈ విధముగా, దేవుని నీతి వారికి తెలియజేయబడెను. అయినను దీనికి అందరు స్పందించి యుండలేదు. ప్రశ్న ఏమిటంటే ఇది బలహీనమాయెనా, లేదా దేవుని కార్యముల నుండి తీసివేయబడెనా? 4వ వచనంలో సమాధానం ఇలా ఉన్నది "నీ మాటలలో నీవు నీతిమంతుడవుగా తీర్చబడునట్లును నీవు వ్యాజ్యెమాడునప్పుడు గెలుచునట్లును అని వ్రాయబడిన ప్రకారము ప్రతి మనుష్యుడును అబద్ధికుడగును గాని దేవుడు సత్యవంతుడు కాక తీరడు." మనమెప్పుడైతే దేవుని నీతిని గూర్చి మాట్లాడుచున్నామో అప్పుడు దేవుని యొక్క ప్రవర్తనను గూర్చి మాట్లాడుతున్నామని గ్రహించాలి. తీర్పు తీర్చుటలోను మరియు పాపులను ఖండించుటలోను ఆయన న్యాయముతోపాటుగా తన స్వంత శాసనమునకు ఆయన విశ్వాస్యత ఏక కాలములో ఉంటుంది.

పుష్పముల ప్రదర్శనలో తీర్పు తీర్చు సందర్భమును ఉదాహరణగా మనము తీసుకొనవచ్చు. ఒక పుష్పము మరొక పుష్పముకంటే పరిపూర్ణమైనదని తీర్పు తీర్చేవారు ఎలా నిర్ణయిస్తారో చూచి మీరెప్పుడైనా ఆశ్చర్యపోయారా? పరిపూర్ణమైన పుష్పము యొక్క వివరణ నమూనా వారు కలిగియుంటారు. అయినప్పటికీ ఇది మానవుని తీర్పు, కాని పరిపూర్ణమైన పుష్పము అంటే ఎక్కువ రేకులు కలిగియుండాలి. మరియు పెద్దదిగా ఉండాలి అని ఎవరో నిర్ణయించారు. ఇప్పుడు నీవు గనుక పుష్పములను పుష్పముల ప్రదర్శనకు తీసుకువస్తే అవి గెలుస్తాయా లేదా అనేది నిర్ణయించబడిన ప్రమాణము మీద ఆధారపడి ఉంటుంది. కాని మనుష్యుడు అంతకు ముందెన్నడూ చూడని ఒక పువ్వుల గుత్తిని ఒక వ్యక్తి తీర్పు కొరకు తీసుకువస్తే అవి గెలుస్తాయా లేదా అనేది నిర్ణయించబడిన ప్రమాణము మీద ఆధారపడి ఉంటుంది. కాని మనుష్యుడు అంతకు ముందెన్నడు చూడని ఒక పువ్వుల గుత్తిని ఒక వ్యక్తి తీర్పు కొరకు తీసుకువస్తే ఏ ప్రమాణముతో అవి తీర్పునొందును? పువ్వుల గుత్తికి మొదటి స్థానము ఇవ్వాలో లేక చివరి స్థానము ఇవ్వాలో తెలియక వారు నిర్ణయము తీసుకొనలేరు.

6వ వచనంలో ఇదే పౌలు చెప్పుచున్నాడు. మనము గనుక ఆయనను (ఆయన నీతిని) ఒక ప్రమాణము వలె స్వీకరించనియెడల దేవుడు ఈ లోకమునకు ఏలాగు తీర్పు తీర్చును? మనుష్యులందరూ (వారి నీతి) అబద్ధికులవలె తప్పక పరిగణింప బడవలెను మరియు దేవుడు సత్యవంతుడగును గాక. కొంతమంది ఇలా అనవచ్చు అసలు తీర్పు తీర్చటం ఎందుకండీ? అయ్యో తీర్పు లేకపోతే బహుమానములు లేవు. ప్రజలు పువ్వులను తీర్పుపొందుటకు తెచ్చారు. వారు బహుమానము గాని సరిచేయబడు సూచనను గాని పొందుకొనుటకు ఇష్టపడ్డారు. అయిననూ, తీర్పు తీర్చుటకు ఒక నమూనా గనుక లేనట్లయితే బహుమానముండదు మరియు సరిచేయ బడుటకు సూచన కూడా ఉండదు.

దేవుని నీతి మనకు నమూనాయై యున్నది. ఆయన ఆత్మీయ విధులకు మన జీవితములు లోబడినట్లయితే మన బహుమానము సంతోషమే. మనము దుర్నీతి కలిగిన వారమై మరియు సత్యమును అడ్డగించిన వారమైతే మన బహుమానము దు:ఖము. నీతికి దుర్నీతితో ఏమి సాంగత్యము వెలుగునకు చీకటితో ఏమి పొత్తు (2 కొరింథీ. 6:14). దేవుని ధర్మశాస్త్రము (రోమా 8:7) దేవుని నీతియైయున్నది. ఇది క్రీస్తుయేసునందు జీవమునిచ్చు ఆత్మ యొక్క నియమమునైయున్నది (రోమా 8:2). జీవితమునకు ఇవిగాక మరి ఏ ఇతర నియమములైనను పాపమే. అవి సాధారణముగా దుర్నీతితో ఉన్నవి. యోహాను చెప్పాడు నీతిని జరిగించువాడు నీతిమంతుడు మరియు పాపమును జరిగించువాడు దుర్నీతిని కూడా జరిగించువాడై పాపిగా ఉన్నాడు. దయ చేసి 1వ యోహాను 2:39, 3:4-10 చదువుము. క్రైస్తవుని నవీన స్వభావము దేవుని పోలికగా నీతిలోను మరియు సత్యము యొక్క పరిశుద్ధతలోను సృష్టించబడినది (ఎఫెసీ. 4:24). దురాత్మ శక్తులతో పోరాడుటకు దేవుని నుండి మనము పొందుకొనిన క్రైస్తవ సర్వాంగ కవచములో నీతి కూడా భాగమైయున్నది (ఎఫెసీ. 6:14). సువార్త యందు దేవుని నీతి బయలుపరచబడెను (రోమా 1:16,17). లోకములో దేవుని నీతిని స్థాపించుట కొరకై యేసు చనిపోయెను మరియు విశ్వాసులందరికి దేవుని నీతి లభ్యమ గుటకై ఆయన చనిపోయెను (గలతీ. 2:21). జీవము మరియు నీతి సహజీవనము చేయునవై యున్నవి (గలతీ. 3:21). "దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడియుండునట్లు" లేఖనములలో ఆయన నీతి మనకు స్పష్టంగా తెలియజేయబడినందుకు మనం దేవునికి కృతజ్ఞులము. "దైవావేశము వలన కలిగిన ప్రతిలేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును, నీతి యందు శిక్ష చేయుటకును ప్రయోజనకరమైయున్నది." 2 తిమోతి 3:16,17. చదువుము.

ఒక పుష్ప ప్రదర్శనలో సరియైన నమూనా ఒక ప్రమాణము వలె ఉండకపోతే తీర్పు తీర్చునపుడు బహుమానముండదు. అందరికీ మొదటి స్థానం ఇవ్వడానికి నిర్ణయించుకుంటే సరియైన పుష్పము అభివృద్ధి చెందుటకు బాగా కష్టపడి పనిచేసిన వారికి ఇది న్యాయము చేకూర్చదు. ఈ విధమైన ఏర్పాటుతో ప్రతి ఒక్కరు బాధ పడుదురు.

మానవుని జీవితమనేది ఒక పుష్పప్రదర్శన కంటే మరింత తీవ్రంగా ఆలోచించ వలసినది. బహుమానములు నిత్యమైనవి మరియు పోగొట్టుకొనువారు నిత్యము శిక్షకు పాత్రులు. కాబట్టి, మన జీవితములను అభివృద్ధి పరచగలుగు సరియైన నమూనాను కనుగొనడమనేది చాలా ప్రాముఖ్యము. యూదా ప్రజలు చాలా పెద్ద తప్పిదమును చేసిరి. "ఏలయనగా వారు దేవుని నీతినెరుగక తమ స్వనీతిని స్థాపింప బూనుకొనుచు దేవుని నీతికి లోబడలేదు." (రోమా 10:3). దయ్యము మానవుని జ్ఞానము ద్వారా, మనలను గలిబిలి చేయుటకు ప్రయత్నించును. మన

స్వనీతిని సరియైన నమూనావలె ఉపయోగించుటకు అపవాది మనలను ప్రేరేపించును. యెషయా చెప్పాడు, “మానవుని నీతి మురికి గుడ్డలు” (యెషయా 64:6). దేవుని నీతి అంటే ఏమిటి? నిజంగా దేవుడు చేయు సమస్తమును నీతియైయున్నది.

“క్రీస్తునందు” దేవుని నీతి ఎలా బయలుపరచబడెనో అనునది మన తరువాత పాఠములో మనము చూద్దాము. మన హృదయము మీద మరియు మనస్సు మీద ఆయన తన జీవ నియమములను దేవుడు వ్రాయునట్లుగా ఆయన నీతి యను బహుమానము మనకు సహాయము చేయగలదు. దేవుని నీతి కనుగుణంగా మన గుణము అభివృద్ధి చేసికొందుము. మంచి చెడుల తెలివితో ఈ శరీరములో ఉన్నంత కాలము అది అంత సులభము కాదు, అయినప్పటికిని ఈ పోరాటం బహుమానమును గెలుస్తుంది.

ఆయన ప్రత్యక్షతను ఆపేక్షించు వారి కొరకు నీతియను కిరీటము వేచియున్నది. (2 తిమోతి 4:8). “అయినను మనమాయన వాగ్దానమును బట్టి క్రొత్త ఆకాశముల కొరకును క్రొత్త భూమి కొరకును కనిపెట్టుచున్నాము. వాటియందు నీతి నివసించును” (2 పేతురు 3:13). జయించువారందరితోను దేవుడు ఉండును.

## చర్చ కోసం ప్రశ్నలు

1. దేవుని నీతిని వివరించు కొన్ని మాటలను వ్రాయుము.
2. దేవుని నీతికి సంబంధించి ధర్మశాస్త్రము మరియు ప్రవక్తలు ప్రకటించినది ఏమిటి?
3. ఇక్కడున్న ప్రశ్నకు దేవుడే ఎందుకని జవాబు, వివరించుము: ఒక చర్య గాని ఆలోచన గాని మంచిగా లేక చెడ్డగా ఎందుకు ఉంటుంది?
4. నిర్ణయము తీసుకొనుటకు ఎవరి యొక్క నీతి ప్రమాణము ఉపయోగించబడాలి పౌలు ఒక సూటియైన వివరణ ఇచ్చాడు అది ఏమిటి?
5. దేవుని ప్రమాణమును బట్టి తీర్పును కలిగియుండుట నీతిమంతుడైన వ్యక్తికి మంచిది ఎందుకు?
6. దేవుని నీతి ననుసరించి గెలుచు వ్యక్తి కొరకు ఉన్న బహుమానములు ఏమిటి?
7. పాపము అనగా ఏమిటి?
8. దేవుని నీతిని గూర్చి మనము ఎక్కడ నేర్చుకొంటాము? అది ఎవరియందు బయలుపరచబడును?
9. దేవుని నీతికి మానవాళికి మధ్య ఉన్న సంబంధమునకు పుష్ప ప్రదర్శనలో ఉన్న తీర్పు పద్ధతి ఏ విధముగా మంచి ఉదాహరణగా ఉన్నదో వివరించుము?
10. యూదా ప్రజలు నీతిని గూర్చి ఒక తీవ్రమైన తప్పిదమును చేసిరి.

    ఎ) అది ఏమిటి?

    బి) అపవాది మనల్ని గలిబిలి చేయుటకు ఎలా ప్రయత్నించును?